# స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు




**కర్నూలు, ఆగస్టు 03, ప్రభాతవార్త :** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పేరుతో సంబరాలు జరుపుకుంటున్న వేళ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ్, డిఆర్వో నాగేశ్వర రావు తో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండేళ్లుగా కోవిడ్ వల్ల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోలేక పోయామని, ఈసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు అధికారులు సమన్వయంతో పనిచేసి ఘనంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రోటోకాల్, ప్రముఖుల ఆహ్వానం, సీటింగ్ ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని కర్నూలు ఆర్డీవోను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడే విధంగా, అందరినీ అలరించే విధంగా ఎక్కువగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓ ను ఆదేశించారు. అభివృద్ధిని ప్రతిబింబించే విధంగా, అందరినీ ఆకట్టుకునేలా శకటాల ప్రదర్శనను ఏర్పాటు చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే ఎగ్జిబిషన్ స్టాల్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ పెరేడ్ మైదానంలో పారిశుద్ధ్యం, త్రాగునీటి ఏర్పాట్లను చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.. .జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సందేశ ప్రతి తయారు చేసి ఇవ్వాలని సమాచార పౌర సంబంధాల శాఖ ఉపసంచాలకులను కలెక్టర్ ఆదేశించారు... ఈ కార్యక్రమానికి అవసరమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాలు వస్తున్నందున గ్రౌండ్ లో అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు సిఫార్సు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తల్లిపాలు శిశువుకు సంజీవని

**వెల్దుర్తి, ఆగస్టు3, ప్రభాతవార్త :** తల్లిపాలు(మొదటి ముర్రుపాలు) శిశువుకు సంజీవని అని ఐసిడిఎస్ వెల్దుర్తి మండల సూపర్‌వైజర్ శోభారాణి అన్నారు. మండలంలోని రామళ్లకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 1,2,3,4 అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, బాలింతలు, గర్భిణీలు, కిశోరబాలికల సమక్షంలో తల్లిపాల వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతను, తల్లి గర్భం దాల్చినప్పటి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ భోజనాలు ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మద్దమ్మ, టీచర్లు సువార్త, కాంతమ్మ, రేణుక, రాధమ్మ, లక్ష్మీనారాయణమ్మ, గర్భవతులు, బాలింతలు, ప్రీస్కూలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటికి జకాతి సొమ్ము చెల్లించాలి

**ఎమ్మిగనూరు, ఆగస్టు 03 ప్రభాతవార్త:** మున్సిపాలిటికి జకాతి సొమ్ము చెల్లించలేని కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలిని సిపిఐ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్నగౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్నలు డిమాండ్ చేశారు, బుధవారం స్థానిక సిపిఐ పార్టి కార్యలయంలో విలేకర్ల సమాశంలో వారు మాట్లాడుతూ మున్సిపాలిటికి రావాల్సి సొమ్మును రాబట్టడంలో కమిషనర్ ఘెరంగా వైఫల్యం చెందారని కాబట్టి ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిజాయితీ నిరూపించుకోవాలంటే తక్షణమే ఎవరైతే కాంట్రాక్టుగా ఉండి మున్సిపాలిటి సొమ్ము చెల్లించలేని వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చెయించి సొమ్మును రికవరీ చేయాలని లేనిపక్షంలో మున్సిపాలిటి అధికారుల కూడా కాంట్రాక్ట్‌తో వాటా ఉందనే అనుమానం వ్యక్తం అవుతుందని వారు తెలిపారు, లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ధర్నాలు, రాస్తోరోకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈసమావేశంలో సిపిఐ పట్టణ సహయ కార్యదర్శి బాలరాజు, సమీవుల్లా, ప్రజాసంఘాల నాయకులు సత్యన్న, విజయేంద్ర పాల్గోన్నారు.

## అందరికి అందుబాటులో నారాయణ ప్రైమ్ స్కూల్

– గురుకులలో టాప్ ర్యాంక్ నారాయణ ప్రైమ్‌కే సాధ్యం

**ఆస్పరి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఉన్నత విద్యకై విద్యార్థుల బంగారు భవిష్యత్తుకై ఎక్కడికో దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే అవసరం లేదని ఆస్పరిలో నారాయణ ప్రైమ్ స్కూల్‌లో మీ పిల్లలను చేర్పించి మీ యొక్క పిల్లల ఉజ్వల భవిష్యత్తును మార్చుకునే అవకాశం స్కూల్ అందిస్తుందని ఆ పాఠశాల కరస్పాండెంట్ నరేష్ ఆచారి అన్నారు. 2021-22లో జరిగిన గురుకుల నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 12మందిలో 8మంది విజయం సాధించారన్నారు. శ్రీ సాయి అనే విద్యార్థికి 27వ ర్యాంక్ రావడం చాలా సంతోషంగా ఉందని అలాగే పాఠశాలకు డ్రెస్‌కోడ్ వచ్చిన సందర్భంగా స్కూల్ ముందు టపాకాయలు కాలుస్తూ స్వీట్‌లు పంచారు. ఆదోని రోడ్డులో కరెంట్ సబ్‌స్టేషన్ పక్కన నారాయణ ప్రైమ్ స్కూల్‌లో విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో అతి తక్కువ ఫీజుతో విద్యను అందిస్తుందన్నారు. 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు ప్రొజెక్టర్ ద్వార ఈటెక్నో ఎడ్యుకేషన్ ఇస్తూ మరియు వారికి కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఇస్తున్నామని, 4,5 తరగతి విద్యార్థులకు గురుకుల మరియు నవోదయ, సైనిక్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ కూడ ఇస్తున్నామని వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో అధ్యాపకులే యాజమాన్యంగా పనిచేస్తూ విద్యార్థులను వారి బంగారుబాట పట్టిస్తున్నటువంటి నారాయణ ప్రైమ్ స్కూల్‌లో విద్యార్థులను చేర్పించాలని స్కూల్ ప్రిన్సిపల్ రామకృష్ణ, డైరెక్టర్ దీప్తి, అకాడమిక్ డీన్ సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు, అరుణ, శ్రీలేఖ, జ్యోష్న, రమంజినమ్మ, అనిత, గంగమ్మ, నారాయణ, రామకృష్ణలు కోరారు.

## ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో..

**ఆదోని, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు, మాజీ జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ నథాడ్ ఇస్మాయిల్ అన్నారు. రాష్ట్రంలో ప్రతి విద్యార్థి చదువుకోవాలనే ఉద్దేశ్యంతో అమ్మఒడి, విద్యాకానుక, విద్యా దీవెన, రైతులకు రైతుభరోసా, పంటల భీమా, ఇన్సూరెన్స్ తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి అక్కాచెల్లెమ్మకు పక్కా ఇళ్ల నిర్మించాలనే ఉద్దేశ్యంతో జగనన్న కాలనీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే టిడ్కో ఇళ్లను త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తెలియజేసినట్లు తెలిపారు. త్వరలోనే టిడ్కో ఇళ్ల పూర్తి చేసి అర్హులైన వారికి అందయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి టిపిఓ కూడ పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు.

## సీజినల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నందికొట్కూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త:** వర్షాలు కురుస్తుండడంతో సీజినల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అందరు అప్రమత్తంగా డాక్టర్.కృష్ణమూర్తి, డాక్టర్ శివకుమార్‌గౌడు తెలిపారు. బుధవారం పట్టణంలోని విద్యానగర్, మారుతినగర్, హాజీనగర్‌లో వైద్య శిబిరాలు నిర్వహించారు. శిబిరంలో పలువురికి చికిత్సలు నిర్వహించి మందులు అందజేశారు. అవసరమైన వారికి పరీక్షల నిమిత్తం వైద్యశాలకు పంపించారు. వారు మాట్లాడుతు వేడి చేసిన నీరు తీసుకోవాలని, జ్వరం. జలుబు లాంటివి వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నదిని తలపిస్తున్న కోర్టు ప్రాంగణం

**ఆదోని రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** పట్టణంలో మంగళ, బుధవారాల్లో కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని పలు కాలనీలు, వీధులు జలమయమయ్యాయి. పనుల నిమిత్తం కోర్టు, ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాలకు ప్రతిరోజు ప్రజలు తమ అవసరాల నిమత్తం వస్తుంటారు అయితే తహశీల్దార్, కోర్టు, ఆర్డీఓ కార్యాలయాల ప్రాంగణంలో వర్షపునీరు చేరి నదిని తలపిస్తుంది. దీంతో న్యాయవాదులు, అధికారులు, కార్యాలయాలకు వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. న్యాయవాదులు కోర్టుకు వెళ్లేందుకు తీవ్ర అవస్థలు పడ్డారు. ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితే ఇలా ఉంటే.. పట్టణంలోని కాలనీల పరిస్థితి ఎలా ఉంటుందో.. ఇట్టే అర్థమవుతుందని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

## తల్లిపాలు బిడ్డలకు ఆరోగ్యకరం

**కాచాపురం(మంత్రాలయం), ఆగస్టు 3, ప్రభాతవార్త:** తల్లిపాలు బిడ్డలకు ఆరోగ్యకరమని, తల్లులు ఆరు నెలల వరకు బిడ్డలకు తప్పకుండా పాలు ఇవ్వాలని అంగన్‌వాడీ టీచర్ లలితమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాచాపురం గ్రామంలోని అంగన్‌గాడి కేంద్రంలో తల్లులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డలు తల్లిపాలు తాగడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పొందవచ్చని చెప్పారు. బిడ్డ తల్లిపాలు తాగడం ద్వారా ఆరు నెలల వరకు గర్భం దాల్చే అవకాశం ఉండదని వెల్లడించారు. తల్లిపాలు పుష్కలంగా రావాలంటే పౌష్టికాహారం అధిక మొత్తంలో తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జంబులమ్మ, ఆయా మాధవి తదితరులు పాల్గొన్నారు.

## త్రివర్ణ పతాకం అనే అంశపై పెయింటింగ్ పోటీలు

**నందికొట్కూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రతి ఇంట జాతీయ జెండా భారతదేశ పౌరుషం త్రివర్ణ పతాకం అనే అంశాలపై బుధవారం పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.సునీత శుభాకాంక్షలు తెలిపి భావి భారత పౌరులుగా ప్రతి విద్యార్థి దేశ పురోగతికి తోడ్పాడాలని సూచించారు. సదస్సు కన్వీనర్ డాక్టర్.అన్వర్‌హుశ్శేన్ మాట్లాడుతు విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్లీన కళా నైపుణ్యాలను తీర్చిదిద్దే ఇలాంటి పోటీలు వారి వ్యక్తిత్వానికి దేశభక్తికి ప్రతీక అని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**ఎమ్మిగనూరు, ఆగస్టు 03 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిధిలోని సోగనూరు గ్రామంలో బుధవారం అంగన్వాడి 4వ సెంటర్లో తల్లిపాల ఆవరోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు, ఈకార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ్ కుమారి పాల్గోన్నారు, ఈసందర్బంగా గర్భిణిలను ఉదేశించి విజయ్‌కుమారి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు బిడ్డకు ఇవ్వడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందిన్నారు, కావునా ప్రతిఒక్కరు పుట్టిన బిడ్డ పట్ల ప్రత్యేక జాగ్రతులు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం పుష్ప, ఆశ వర్కర్లు, అంగన్వాడి వర్కర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానం

**నంద్యాల రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానమని జిల్లా ఏరియా కో-ఆర్డినేటర్ విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని అయ్యలూరు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. బిడ్డపుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు తాగడం ద్వారా బలంగా ఉంటారన్నారు. మొదటి అరునెలల కేవలం తల్లిపాలుమాత్రమే తాపించాలన్నారు. తల్లిపాలు తాగడం వల్ల పిల్లల్లో రోగనిరోధకశక్తి అభివృద్ధి చెందుతుందన్నారు. డా.జగదీష్‌చంద్రపాల్ మాట్లాడుతూ తల్లిపాలు తాగడం వల్ల ఎలాంటి ఇన్‌స్పెక్షన్ అయినా దరిచేరకుండా కాపాడుతుందని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలు అనారోగ్యభారిన పడకుండా తల్లులకు కూడ రొమ్ముక్యాన్సర్ రాకుండా ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ సెక్రటరీ భారతీ, నర్మద, చిన్నవెంకటమ్మ, సూపర్‌వైజర్ మల్లిఖార్జున, అశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల దగ్గరకు వెళ్లి సమస్యలను పరిష్కరిస్తాం

– ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

**కర్నూలు మున్సిపాలిటి, ఆగస్టు 3, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో స్థానిక 17వ వార్డులోని 41వ సచివాలయంలో నందు ఎల్‌బిజి నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్ ప్రజల దగ్గరకు వెళ్లి ప్రభుత్వం యొక్క పనితీరు, సమస్యలపై ప్రజలనడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతిఇంటికి ఏన్నిరూపాల్లో అందించారు అనేది క్లుప్తంగా వారికి అర్థికంగా ఒక్క కుటుంబంకు అలాగే కుటుంబంలో ఎన్ని విధాలుగా ప్రభుత్వం అర్థికసాం అందజేస్తున్న విషయం ప్రజలకు తెలియపరిచినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎల్‌బినగర్‌లో ఉన్న కాల్వల సమస్య, నీటి సమస్య తదితర ముఖ్య అంశాలపై ప్రజలు ఇచ్చిన సూచనలు, సలహాలు కూడ అనుగుణంగా పనులు చేయిస్తామని ఆయన తెలిపారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ కైప పద్మలతరెడ్డి, సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్, విజిలెన్స్ నియామకం కొరకు ధరఖాస్తు

**నంద్యాల విద్య, ఆగస్టు 3, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలో ఎస్సీ, ఎస్టీకి చెందిన అర్హులైన నాయకులు జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలో సభ్యులను నియమించుకోవడానికి ఈనెల 16 తేదిలోపల ధరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా ఎస్సీ సంక్షేమ సంఘం సాధికారిత అధికారిణి చింతామణి ఓ ప్రకటనలో తెలిపారు. దీనికి సమాజసేవ యందు పేరుప్రఖ్యాతులు గడించివారై ఉండాలి. సేవా తపనతో పనిచేయాలనే అలోచన ఉండాలి. జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, దేశస్థాయిల్లో అవార్డులు పొందినవారికి ప్రభుత్వంచే గుర్తింపు పొందిన వారికి ఎంపిక ప్రక్రియ నందు ప్రాముఖ్యత ఇవ్వబడును. కమిటీ పరిశీలించిన పిదప ఐదు మందిని ఎంపికచేసుకుంటారు. ఈపదవి కాలం రెండు సంవత్సరాలు, ఈ పదవిలో గతంలో రెండుపర్యాయాలు కమిటీ సభ్యులుగా పనిచేసిన వారు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులు. ఎస్సీ, ఎస్టీలే కాకుండా ఇతర కులాలకు చెందిన వారికి కూడ ముగ్గురిని ఎన్‌జిఓస్ వారు ఎస్సీ, ఎస్టీ, బిసి తెగల కొరకు సేవలు అందిస్తున్నవారిని కూడ కమిటీ సభ్యులుగా తీసుకుంటారు. అర్హులైన వారు దరఖాస్తులను జిల్లా ఎస్సీ కార్యాలయం పొన్నాపురం కాలనీ నందు ఉన్న కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలి. దరఖాస్తులతో పాటు విశిష్టసేవల ధృవీకరణ పత్రాలు అందజేయాలని పేర్కొన్నారు.

## నిబంధనలకు వ్యతిరేకంగా విధుల్లో ఉన్న టీచర్లను స్కూళ్ళకు పంపాలి

– చిన్నతప్పులకు టీచర్లను సస్పెండ్ చేస్తే – తప్పుచేసిన అధికారులపై చర్యలేవి?

**నంద్యాల విద్య, ఆగస్టు 3, ప్రభాతవార్త:** జిల్లాలో ఓపెన్‌స్కూల్ పదవతరగతి సప్లమెంటరీ జరుగుతున్నాయి. దీనికి టీచర్లను ఇన్విజిలేటర్లు విధులు నిర్వహిస్తారు. అయితే నిబంధనల ప్రకారం 8 కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను మాత్రమే ఇన్విజిలేటర్లకు వేసుకోవాలన్న నిబంధనలున్నాయి. అయితే జిల్లా అధికారులు ఇష్టారాజ్యంగా నిబంధనలు తుంగలో తొక్కి 80 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా వేయడం ఎంతవరకు సమంజసం అంటూ జిల్లా బిటిఎఫ్ అధ్యక్షులు సతీష్‌కుమార్ ఓ ప్రకటనలో అరోపించారు. చిన్న చిన్న తప్పులకు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తుంటే అధికారులు చేసే తప్పిదాలను ప్రశ్నిస్తే కుంటిసాకులు చేబుతూ సస్పెండ్ చేయడం సబబుకాదని పేర్కొన్నారు. కొంతమంది ఉపాధ్యాయులు స్కూళ్ళకు వెళ్ళకుండా విద్యార్థులకు బోధన చేయకుండా జిల్లా కేంద్రమైన నంద్యాల్లో, కర్నూలులో ఏ డ్యూటి పడితే ఆ డ్యూటిని వేయించుకుంటున్నారని అధికారులు కూడ వీరికి వత్తాసు పలకడం అన్యాయం అన్నారు. 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆత్మకూరు మండలం వెంకటాపురం జడ్పీ హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను జాకీర్ ఉశేన్‌ను నంద్యాల పరీక్ష కేంద్రానికి వలిబాషను కర్నూలు పరీక్ష కేంద్రానికి నిబంధనలకు వ్యతిరేకంగా ఇన్విజిలేటర్ డ్యూటి వేయడం సబబు కాదని వారిని వెంటనే పాఠశాలకు పంపాలని డిమాండ్ చేశారు. గతంలో మహిళా ఉపాధ్యాయులను వేదించిన పూర్వపు డిఇఓసాయిరాం, ఎంఇఓ బ్రహ్మోంలపై, నిదులు స్వాహ చేసిన ఎంఇఓలపై హెచ్ఎంలపై తప్పుడు కులధృవీకరణ పత్రాలతో ఉద్యోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఫారెస్టు, బంజరు భూములు స్వాహా చేస్తున్నారు

**నంద్యాల, ఆగస్టు 3, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో ఎక్కడ ఖాళీస్థలాలను, కొండలను అన్‌రిజర్వుడు ఫారెస్టు బంజరు భూములను కొంత మంది భూస్వాములు, రెవిన్యూ అధికారులతో కుమ్మకై వారి పేర్లను అనుభవదారులుగా రికార్డులందు చేర్చుకొని గొర్రెలను మేపుకోనివ్వకుండా ఇబ్బంది కలిగిస్తున్నారని కురువ సంఘం అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె శివన్న, ఉపాధ్యక్షులు కత్తి శంకర్ ప్రధాన కార్యదర్శి రంగస్వామిలు పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని గొర్రెల కాపరుల సమస్యలపై కలెక్టరేట్ దగ్గర ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని చాల ప్రాంతాల్లో కొండలను సైతం అక్రమంగా రెవిన్యూ అధికారులు కొందరికి భూములను ధారదత్తం చేస్తున్నారని అరోపించారు. గడివేముల మండలం మంచాలకట్ట దగ్గర సోలార్ ప్లాంట్ ఏరాటుకు భూమి కొనుగోలులో భాగంగా కొండ ప్రాంతంలో కొంత మంది రెవిన్యూ అధికారులు, కొంతమంది వ్యక్తులు కుమ్మకై అనుభవదారులుగా పేర్లు చేర్చుకొని డబ్బులు తీసుకునేందుకు రెవిన్యూ అధికారులు కుమ్మక్కయ్యారని అరోపించారు. అ క్రమణదారులు అధికారులతో కుమ్మకై గొర్రెలకాపరులను మేపుకునేందుకు ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో కొండ ప్రాంతాల్లో బంజరుభూముల్లో గొర్రెలను మేపుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దివాకర్, బాలరాజు, అరుణ్‌కుమార్, లక్ష్మయ్య, బాలమద్దిలేటి, రామకృష్ణుడు, శ్రీనివాసులు, మహేష్, పెద్దలింగయ్య తదితరులు పాల్గొన్నారు. అధికారులతో కుమ్మకై గొర్రెలకాపరులను మేపుకునేందుకు ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో కొండ ప్రాంతాల్లో బంజరుభూముల్లో గొర్రెలను మేపుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దివాకర్, బాలరాజు, అరుణ్‌కుమార్, లక్ష్మయ్య, బాలమద్దిలేటి, రామకృష్ణుడు, శ్రీనివాసులు, మహేష్, పెద్దలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక విద్యను ముక్కలు చేయవద్దు

**కర్నూలు విద్య, ఆగస్టు 3, ప్రభాతవార్త:** 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడాన్ని అపాలని, ప్రాధమిక విద్యను ముక్కలు చేయవద్దని ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ రవిచంద్ర డిమాండ్ చేశారు. స్థానిక కర్నూలు పట్టణంలో గోకారి భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్రబాబు అధ్యక్షత వహించగా ముఖ్య వ్యక్తిగా విచ్చేసిన పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎం రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు సరైన ప్రణాళిక లేకుండా జాతీయ విద్యావిధానం అమలుచేస్తుందని విమర్శించారు. దీని ఫలితంగా విద్యార్థులు డ్రాఫ్‌అవుట్ అయి బాలకార్మికులుగా మిగులుతారని విమర్శించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శి అది, తిరుమలేష్, జిల్లా నాయకులు రాంబాబు, రామకృష్ణనాయుడు, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## చర్యలు తీసుకోవాలి

**కర్నూలు న్యూసిటి, ఆగస్టు 3, ప్రభాతవార్త:** వైయస్‌ఆర్ పార్టీ సోషల్‌మీడియా అధ్యక్షులు గుర్రం దేవేంద్రరెడ్డిపై చర్యలు తీసుకోవాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌పై అనుచిత వ్యాఖ్యాలుచేసిన వైసీపీ వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా 4వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బొగ్గుల ప్రవీణ్ తెలిపారు. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ కారణం చంద్రబాబునాయుడు, లోకేష్ అని అనుచిత వ్యాఖ్యాలు చేసిన దేవేంద్రరెడ్డిపై ఫిర్యాదు చేశారు. జూబ్లి హీల్స్ రోడ్డునం.45 సర్వేనం. 273,274,275,276 రిజిష్టర్ అయిన 6.73 ఎకరాల భూమి కోసం లోకేష్ ఉమామహేశ్వరీని వేధించారని ఫెక్ సర్వేనంబర్ల మీద అసత్య ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ ప్రవీన్, అధికారి ప్రతినిధి రెడ్డిపోగు బజారులు పేర్కొన్నారు.

## పీర్లపండుగకు దర్గాలోకి అనుమతి కల్పించాలి - సిపిఐ

**మహానంది, ఆగస్టు 3, ప్రభాతవార్త:** మహానంది మండలం గోపవరం గ్రామంలో జరిగే పీర్ల పండుగకు సంబంధించి దర్గాలోకి దళితులను కూడ అనుమతించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ సామేల్ అన్నారు. బుధవారం మహానంది పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రాన్ని ఎఎస్‌ఐకి అందజేశారు. గత మూడు సంవత్సరాల క్రితం దళితులను దర్గాలోకి అనుమతిలేకుండా ముస్లీంలకు, దళితులకు మద్య వాగ్వాదం జరిగి అట్రాసిటి కేసులు కూడ నమోదు అయ్యాయని అలాంటి పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా జరుపుకునే పీర్లపండుగ అందరితో పాటు దళితులకు కూడ ప్రవేశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో జరిగే జార్తుల సందర్భంగా ఎలాంటి గొడవలు జరగకుండా పోలీస్‌వారికి విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు.

## అవ్వకు ఆసరా అవుతుందని తెచ్చి ఇచ్చాను

**వెలుగోడు, ఆగస్టు 3, ప్రభాతవార్త:** అసలే కదలలేని పరిస్థితిలో ఉన్న అవ్వకు పింఛన్ ఆసరా అవుతుందని దూరం అయిన తెచ్చి ఇచ్చానని వాలెంటీర్ యం.వెంకటేష్ తెలిపారు. వెలుగోడు సచివాలయం 5లోకి యం.సుంకమ్మకు పింఛన్ వస్తుంది. అయితే సుంకమ్మకు ఆరోగ్యం సరిగా లేక పోవడంతో పాములపాడు మండలం మిట్టకందాలలో ఉంది. పింఛన్ తీసుకునేందుకు రాలేని పరిస్థితిలో ఉండడంతో వాలెంటరీ ఆమె వద్దకు వచ్చి పింఛన్ ఇవ్వడంతో పలువురు ఆయనను అభినందించారు.

## పట్టణంలో 163 పింఛన్లు మంజూరు -కమీషనర్

**నందికొట్కూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త:** పట్టణంలో 14 సచివాలయాల పరిధిలో నూతనంగా 163 వితంతు, వృద్ధాప్య పింఛన్లు మంజూరు అయినట్లుగా మున్సిపల కమీషనర్ శ్రీమతి బేబి తెలిపారు. బుధవారం 10 సచివాలయ పరిధిలో మంజూరు అయిన పింఛన్ల పంపిణి కార్యక్రమం కౌన్సిలర్ నాయబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయిన కమీషనర్ మాట్లాడుతు ప్రభుత్వం అర్హులైన వారందరికి ఇస్తుందన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను వెంటనే తమ పరిధిలో పరిష్కారించాలని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ ఆసిబ్, వార్డు ఎడ్యుకేషన్ డాటా సెక్రటరీ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## కొలువుతీరిన సింగిల్ విండో చైర్మన్లు

**నందికొట్కూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త:** బ్రాహ్మణకొట్కూరు సోసైటి చైర్మన్‌గా మద్దూరు హరిసర్వోత్తంరెడ్డి డైరెక్టర్లుగా జె.పెద్దపుల్లయ్య, ఏ.వెంటనారాయణ పదవి భాధ్యతలు చేపట్టారు. అలాగే నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్‌గా సగినేల హుశేనయ్య, డైరెక్టర్లుగా వంగల సుబ్బారెడ్డి, ఎస్.చాంద్‌బాష బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్యేశ్వరుడికి షష్టి పూజలు

**మద్దికెర, ఆగస్టు 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని శ్రీ సుబ్రమణ్యేశ్వర దేవాలయంలో బుధవారం షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే దేవుడిగా సుబ్రమణ్యేశ్వర స్వామి వెలుగొందుతున్నాడని ఆలయ నిర్వాహకులు ఎస్‌వి విజయ్‌ప్రసాద్ యాదవ్ అన్నారు. పూజల్లో భాగంగా స్వామి వారికి పంచామృతాభిషేకం, హోమాలు, సర్పదోష నివారణ తదితర పూజలు నిర్వహించి దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ ఇంజనీర్లకు సమావేశం

**హాలహర్వి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హాలహర్విలో బుధవారం ఎంపిడిఓ ఆంటోని ఆద్వర్యంలో గ్రామ సచివాలయ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ముఖ్యంగా జగనన్న కాలనీలు వేగవంతం చేయాలని అలాగే జగనన్న ఇళ్ల కట్టించుకునే ఉద్దేశ్యం లేకపోతే జగనన్న పట్టాను వెనక్కి ఇవ్వాలని అలాగే వారి సొంత స్థలాల్లో నిర్మించుకోవడానికి తహశీల్దార్‌తో పోర్షన్ సర్ట్యూట్ పొంది త్వరగా ప్రారంభించాలని ఆయన అన్నారు. అలాగే ఓటిఎస్‌లో కట్టించిన వాటికి రిజిస్ట్రేషన్లు అయ్యాయని ఓటిఎస్ రిజిస్ట్రేషన్ పత్రాలను వారికి అందచేయాలని అలాగే గ్రామాల్లో రైతుభరోసా కేంద్రాలు సచివాలయాలు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మల్లికార్జున, గ్రామ పంచాయతీ అధికారులు, శివ, ఈరన్న, ఆనంద్, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్విజిలేటర్లపై చర్యలు తీసుకోవాలి

**పత్తికొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్విజిలేటర్లపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం మొదలైనటువంటి సప్లిమెంటరీ ఎగ్జామినేషన్‌లో పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియం కళాశాలను పరీక్ష కేంద్రంగా నియమించడం జరిగిందన్నారు. ఇందులో చాలామంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాస్తున్నారన్నారు. అయితే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండోరూంకు ఇన్‌విజిలేటర్‌గా ఉండగా అక్కడ హిస్టరీ సబ్జెక్టు భోదిస్తున్నటువంటి అధ్యాపకురాలిని ఇన్విజిలేటర్‌గా పంపడం జరిగిందని దీంతో పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థుల ఓఎంఆర్ షీట్‌లో సంతకం తప్పుగా ఉందని విద్యార్థులను కొట్టడం సరైంది కాదన్నారు. దీనిని ఏఐఎస్‌ఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందనా న్నరు.

## 'ఎమ్మార్పీస్ దీక్షలకు వాల్మికి సంఘం మద్దతు ..'

**కొలిమిగుండ్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు దార్ల సాంబశివుడు అధ్యక్షతన జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు వాల్మికి సంఘం మండల నాయకులు, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్, తలారి శీను మంగళవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని మాదిగల ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. దీంతో ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు నాగేశ్వరావు మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ కార్యకర్తలు కొలిమిగుండ్ల మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద మునెయ్య, కుళ్లాయప్ప, కంబగిరి, చిన్నమద్దిలేటి, నాగన్న, వెంకటరాముడు, దేవేంద్ర, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు నీచ రాజకీయాలు మానుకోవాలి

**ఆదోని రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** వైసిపి నాయకులు నీచ రాజకీయాలు మానుకోవాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసాపురం వెంకటేష్ చౌదరి తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కీ.శే నందమూరి తారక రామారావు కుటుంబం అంటే మచ్చలేని కుటుంబమని అలాంటి కుటుంబంలో ఉమామహేశ్వరి మరణిస్తే ఆమె మరణాన్ని అడ్డం పెట్టుకుని పనికిమాలిన నాయకులైనటువంటి గుర్రంపాటి దేవేంద్రరెడ్డి, విజయసాయిరెడ్డిలు నారా లోకేష్‌పై బురద జల్లే రాజకీయాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వైసిపి నాయకులు మొదటి నుండి శవ రాజకీయాలు చేస్తూనే వస్తుందని ఇప్పటి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తన సొంత తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని అప్పుడే తాను సిఎం కావాలనే కోరికతో సంతకాలు స్వీకరించిన మహా మేధావి అని ఆయన గుర్తుచేశారు. తన సొంత బాబాయిని చంపిన దుండగులను తప్పించేందుకు మొదట గుండెపోటుతో చనిపోయారని ప్రచారం చేయించిన ఈ మేధావి ఇప్పుడు పనికిమాలిన వైసిపి నాయకులతో నారా లోకేష్‌పై విషం జిమ్మేప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలియజేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు తల్లి, చెల్లి ఎంత కష్టపడినా వారికే చుక్కలు చూపించి బయటికి తరిమేసిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని గుర్తుచేశారు. ఇప్పటికైనా ఈ శవరాజకీయాలు మానుకుని బురద చల్లే ప్రయత్నం మానేస్తే మర్యాదగా ఉంటుందని లేనిపక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన తెలియజేశారు.

## ఆలూరులో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**ఆలూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ, జిల్లా సీనియర్ నాయకులు గూళ్యం ఉచ్చిరంగ ఆలూరు తాలుక ఎంఎస్‌ఎఫ్ నాయకులు వీరాంజిల ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడోరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ చేస్తామని గత 8సం॥లుగా మభ్యపెడుతున్న బిజెపి మొండి వైఖరి నిరసిస్తూ రాబోయే శీతాకాల సమావేశాలలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కళ్లకు నల్లబ్యాడ్జీలు కట్టుకుని నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు హాలహర్వి గంగాధర్, గూళ్యం ఎంపిటిసి మల్లికార్జున, సీనియర్ నాయకులు సుధాకర్, హులేబీడు వీరప్ప, ఆలూరు అధ్యక్షుడు రాజశేఖర్, ఉపాధ్యక్షుడు వీరేష్, పెద్దహోతూరు రాజు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'నేటి నుండి గడప గడపకూ మన ప్రభుత్వం- అంబటి'

**కొలిమిగుండ్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఈనెల 4వ తేదీ నుండి కొలిమిగుండ్ల మండలంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభం అవుతుందని వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి మంగళవారం తెలిపారు. 4న బెలుంశింగవరం, 5న బెలుం గ్రామంలో కార్యక్రమం వుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మండల అధికారులు పాల్గొంటారని, వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని అంబటి గుర్విరెడ్డి పిలుపునిచ్చారు.

## అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలంటూ ఆందోళన

**ఆదోనిలీగల్, ఆగస్ట్03, ప్రభాతవార్త ;** ఆదోని ఆర్టీసీ డిపోలో అక్రమ సస్పెన్షన్‌లను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిపో ముందు ధర్నా చేశారు. జిల్లా కమిటీ పిలుపు మేరకు ఆందోళన చేయడం జరిగిందని డిపో కార్యదర్శి ఉలిగప్ప తెలిపారు. డిపోలో 30 యేళ్లుగా మెకానిక్‌గా పనిచేస్తున్న సుధాకర్‌ను ఛార్జిషీట్‌గానీ, పనిష్‌మెంట్ లేకుండా సస్పెండ్ చేయడం దారుణమన్నారు. అక్రమ సస్పెన్షన్‌ను రద్దు చేసి విధుల్లోకి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డిపో మేనేజర్ నియంతలా వ్యవహరిస్తూ ఉద్యోగులు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పనిభారంతో వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు, సీసీఎస్ డెలిగేట్ చాంద్‌బాషా, రమణమూర్తి, నాయకులు నాగరాజు, విజయ్‌కుమార్, ప్రసాద్, రామాంజనేయులు, నూర్‌బాషా, రియాజ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు03, ప్రభాతవార్త :** లోకకల్యాణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశ్వరూపంలో దర్శనమిస్తాడు. శిల్పాశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. కాగా ప్రతి బుధువారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## మనిషికి కీళ్లె కీలకం

**కర్నూలు న్యూసిటి, ఆగస్టు 3, ప్రభాతవార్త:** మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు తప్పకుండా వ్యాయామం చేయాలని కీళ్లె మనిషికి కీలకమని డా.పి కిరణ్‌కుమార్ చీఫ్ కన్సల్టెంట్-ఆర్థోపెడిక్స్ స్పెషలిస్టు ట్రామా, ఆర్థోస్కోపి, జాయింట్ రీప్లేస్‌మెంట్ కిమ్స్ హాస్పటల్ కర్నూలు వారు తెలిపారు. ఇండియాన్ ఆర్థోఫెడిక్ అసోసియేషన్ 2012 నుండి ఆగష్టు 4న బోన్ అండ్ జాయింట్ దినోత్సవంగా నిర్వహిస్తుందన్నారు. కాల్షియం, ప్రొటీన్లను కలిగియున్న ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఎముక ఆరోగ్యానికి మిటమిన్ డి ఎంతో దోహదపడుతుందన్నారు. యువకుడికి రోజు 15 నిమిషాలు సూర్యరశ్మి అవసరమని చేపలు, గుండ్లు, పుట్టగొడుగులు, బలవర్థకమైన పాలలో మిటమిన్ డి ఉంటుందన్నారు. కండరాలను బలోపేతం చేయడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. ధుమపానం, మద్యపానం చేయడం మానుకోవాలన్నారు. నీరు చమురు, నూనెపడిన చోట భవనాలు, మెట్లపై జాగ్రత్తగా ఉండాలన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు03, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం బుధవారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కాగా సా క్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ,ఫలుఫలోదాకాలతోనూ,హరిద్రోదకం,శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## 'విద్యార్థి బస్సు ప్రారంభించిన జడ్పీచైర్మేన్'

**మీర్జాపురం(కొలిమిగుండ్ల), ఆగస్టు 3, ప్రభాతవార్త :** మండలంలోని మీర్జాపురం గ్రామానికి విద్యార్థి బస్సును జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన సుమారు 60మందికి పైగా విద్యార్థులు పాఠశాలకు కాలినడకన కొలిమిగుండ్లకు చేరుకొనేవారు. దీంతో జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థి బస్సును ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు వైఎస్ నారాయణరెడ్డి, వై.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కొరకు బస్సు ఏర్పాటు చేయాలి

బనగానపల్లెరూరల్,ఆగస్టు3,ప్రభాతవార్త: బనగానపల్లె ఆర్టీసీ బస్టాండ్ నందు విద్యార్థులతో కలిసి టీఎన్ఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌యాదవ్ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సుదర్శన్‌యాదవ్ మాట్లాడుతూ జోలాపురం,చెర్లోకొత్తూరు,క్రిష్ణగిరి తదితర గ్రామాలకు బస్సు సర్వీసు నడపకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఆర్టీసీ వారు బస్సు సర్వీసు ఏర్పాటు చేయకపోవడం వల్ల విద్యార్థులు ఆటోలలో ప్రయాణం చేయాల్సి వస్తుందని,అంతేకాకుండా పై గ్రామాలు మెయిన్ రోడ్డుకు దాదాపు ఒకట్రెండు కిలోమీటరు దూరంలో గ్రామాలు ఉన్నాయని, బస్సు,ఆటోల కోసం మెయిన్ రోడ్డుకు రావాలంటే చాల దూరం నడిచి మెయిన్ రోడ్డు మీదకు రావాల్సి ఉందన్నారు.ఒక వేళ బస్సులు వచ్చినా అవి ప్రయాణీకులతో నిండి ఉండడంతో విద్యార్థులు ఫుట్‌పాత్‌ల మీద ఉండి ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు. బస్సులు మిస్ అయితే ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందని అయితే ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతోపాటు ఈ ఆటోలలో పాఠశాలలు,కళా శాలలకు వచ్చే విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం,ఆర్టీసీ వారు విద్యార్థుల సౌకర్యం కోసం పై గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

## మా ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**పత్తికొండ, ఆగస్టు3, ప్రభాతవార్త:** ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అందరికి అందుబాటులో ఉండి కులం,మతం భేదం లేకుండా అందరికి సంక్షేమ పథకాలు ఇంటింటికి వెళ్లి అందజేస్తుందని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు.బుధవారం పత్తికొండ పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా ప్రభుత్వం ఏదో ఒక పథకం ద్వారా పేదలకు లబ్ది చేకూరుస్తుందన్నారు.మా జగనన్న ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందేలా గ్రామ సచివాలయాలు,వలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చారన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు సరిగ్గా అందుతున్నాయా లేదా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపడుతుందన్నారు.పట్టణంలో నీటి సమస్య,విద్యుత్ సమస్య,డ్రైనేజీ సమస్యల పై ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు ఆమె తెలియజేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు గ్రామ సచివాలయ ఉద్యోగాలు,వలంటీర్ల ద్వారా ఉపాధి కల్పించిందన్నారు. పట్టణంలో బుడగజంగాల కాలనీలో గడప గడపకు కార్యక్రమంలో



గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీదేవి

భాగంగా ఇంటింటి తలుపులుకొట్టి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఆ కాలనీలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు.సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నారా యణదాస్,సర్పంచ్ కొమ్ము దీపికా,మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,సహకార సొసైటీ డైరెక్టర్ పల్లె ప్రతాప్‌రెడ్డి,లలితా హోటల్ రామచంద్ర,ఎమ్మెల్యే పీఏ మల్లికార్జునరెడ్డి,ఎంపిడిఓ పార్థసారథి,ఈవోఆర్డీ శ్రీకాంత్ చౌదరి, సచివాలయ ఉద్యోగులు పులిరాజు,రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు

### -మొదటి, రెండవ పరీక్షల్లో 935 మంది విద్యార్థులు గైర్హాజరు

నంద్యాల విద్య, ఆగస్టు 3, ప్రభాతవార్తః ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు 84 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం నిర్వహించగా రెండింటిలో కలిసి 935 మది విద్యార్థులు గైర్హాజరయినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 64.060 మంది హాజరుకావాల్సి ఉండగా 441 మంది గైర్హాజరయ్యారు.సెంటర్లల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి మాల్‌ప్రాక్టిస్ కేసులు నమోదుకాలేదన్నారు. మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు.

## ఎస్సి వర్గీకరణ కోసం అర్ధనగ్న ప్రదర్శణ

**కోవెలకుంట్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

ఎస్సిన వర్గీకరణ కోరుతూ యంఆర్‌పియస్ జాతీయ అద్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుతో గత దండోరా కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శతో నిరసన తెలిపారు. గత 20వ తేది నుండి అన్ని రెవెన్యు కార్యాలయాల ఎదుట యంఆర్‌పియస్ కార్యకర్తలు రిలే దీక్షలు చేపట్టారు.ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సి వర్గీకరణ బిల్లు ప్రవేశ పట్టాలని కోరుతు దీక్షలు చేపట్టారు.అందులో బాగంగా కోవెలకుంట్ల రెవెన్యు కార్యాలయం ఎదుట రాజు కత్తి ఓబులేసు నేతృత్వంలో దీక్షలు చేపట్టారు. వీరు బుదవారము అర్ధనగ్న ప్రదర్శణలో నిరసన తెలిపారు.

## కళార్చనలో చిత్రలేఖనం, పద్యపఠనం, కవితాగానం పోటీలు



**నంద్యాల, ఆగస్టు 3, ప్రభాత వార్తః** కళారాధన సాంస్కృతిక సంస్థ అధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరిం చుకొని అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా బుధవారం 20వ మాతృభూమికి కళార్చన పోటీలు ఘనంగా నిర్వహించినట్లు కళారాధన నిర్వాహకులు డా.రవికృష్ణ, ప్రసాద్, కురా ప్రసాద్, రత్న, కత్తి రంగనాథ్‌లు తెలిపారు.బుధవారం పోటీలలో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభాత సమయంలో పల్లెసీమలు అనే అంశంపై విద్యార్థులు తమ కుంచలతో వివిధ రంగుల మిశ్రమాలతో చిత్రలేఖన కళను చూపించారు. పోటీ ముందు వకృత్వపు పోటీలో దేశనాయకుని గురించి విద్యార్థులు చక్కటి ఉపన్యాస ప్రతిభ చూపారు. జూనియర్, సీనియర్ జరిగిన విభాగాల పోటీల్లో పద్యపఠనం, కవితాగానంలో బాలలు రాగయుక్తంగా పద్యాలాపన, ఉత్తేజపూరిత కవితాగానంతో అలరించారు. పోటీలకు శేషఫణి, అన్నెం శ్రీనివాసరెడ్డి, మంజుల కొప్పుల ప్రసాద్, నీలకంఠమాచారి న్యాయనిర్ణేతలుగా నిర్వహించారు. గురువారం జరగనున్న పోటీల్లో సంస్కృతి పోటీలు, విద్యార్థులపై టివి, మొబైల్ ప్రభావం, పర్యావసనాలు అనే అంశంపై వకృత్వపు పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహిస్తామని పాఠశాల విద్యార్థులు అధికంగా పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

## గ్రామాలను సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

**ఆదోని రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బైచిగేరి,నాగలాపురం,కపటి గ్రామాలను జిల్లా పంచాయతీ అధికారి టి నాగరాజునాయుడు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శానిటేషన్,ఎస్‌డబ్ల్యుపిసి షెడ్స్,స్వచ్ఛగృహ,జెఎస్ఎస్,ప్రియారిటీ బిల్డింగ్స్,హౌసింగ్ కాలనీ మరియు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా తదితర అంశాలపై ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు,సచివాలయ సిబ్బందికి మరియు క్లాప్ మిత్రాలకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో వీధుల యందు తిరిగి ప్రజలకు,సిబ్బందికి సూచన చేశామన్నారు. అలాగే సచివాలయాలు తనిఖీ చేసి బయోమెట్రిక్ హాజరు మరియు రికార్డులపై తగు సూచనలు చేసినట్లు తెలియజేశారు. వీరివెంట విస్తరణాధికారి ఎ జనార్ధన్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది,క్లాప్ మిత్రస్,వాలంటరీలు పాల్గొన్నారు.

## పదవ తరగతి సప్లమెంటరీ ఫలితాలు విడుదల

### - ఇకపై పదిలో నో అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు

**నంద్యాల విద్య, ఆగస్టు 3, ప్రభాతవార్తః** పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా సప్లమెంటరీకి 2,02,648 ధరఖాస్తు చేయగా అందులో 1,91,800 మంది పరీక్షలు రాశారు. ఇందులో మొత్తం విద్యార్థులు 64.23 శాతం ఉత్తీర్ణులయ్యారు. బాలురులో 60.83 శాతం, బాలికలు 68.76 శాతం ఉత్తీర్ణులయ్యారు. అత్యధికంగా ప్రకాశం జిల్లాలో 87.52 శాతం ఉత్తీర్ణత గాక, పశ్చిమగోదావరి జిల్లాలో అత్యల్పంగా 46.66 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 28,642 మంది పరీక్షలు రాయగా ఇందులో 68.72 శాతం ఉత్తీర్ణులయ్యారు. పరీక్ష ఫలితాలు విడుదలచేస్తు విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే రోజులో పది అడ్వాన్స్‌డ్డు పరీక్షలు ఉండవని కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఈ విధానం ఈఏడాదితోనే అఖరు అన్నారు. వచ్చే ఏడాది నుంచి సప్లమెంటరీ పరీక్షలు ఉంటాయి. కానీ అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షలు ఉండవని తెలిపారు.

## నిరాశ్రయులైన వారికి నిత్యావసర వస్తువులు పంపిణీ

**దేవనకొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త :** బుధవారం కురిసిన వర్షానికి కొట్టం కూలి నిరాశ్రయులైన భాదిత కుటుంబానికి సర్పంచ్ ఈరమ్మ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మ ండల పరిధిలోని కుంకనూరు గ్రామంలో కురువ రాజు కొట్టంలోకి వర్షపు నీరు వెళ్లడంతో కొట్టం కూలిపోయి ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు మొత్తం తడిసిపోవడంతో బుధవారం తన సొంత ఖర్చులతో 50 కేజీల బియ్యం, 2కేజీల నూనె,2 కేజీల బ్యాళ్లతో పాటు మరికొన్ని నిత్యావసర వస్తువులను గ్రామ సచివాలయంలో భాదిత కుటుంబానికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి కూడ ఆర్థిక సహాయం అందేలా చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గాయత్రితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యన్నదాన పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు03, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకానికి సికింద్రబాద్ వాస్తవ్యులు అజయ్‌కుమార్ అనుదాత రూ. 1,00,000/-లు బుదువారంనాడు సహయకార్యనిర్వహణాదికారి మల్లయ్యకు చెక్కును విరాళముగా అందజేసారు. దాతలనుశ్రీస్వామివార్లశేషవస్త్రాలతోసత్కరించిలడ్డూప్రసాదాలను అందజేసారు.

## ఈనెల 6వరకు ఈకెవైసి గడుపు పెంపు

**హోలహర్వి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఈ నెల 6వ తేదీ వరకు ఈకెవైసి గడుపును పెంచినట్లు మండల వ్యవసాయాధికారి శివశంకర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్ కింద అర్హత గల ప్రతిఒక్క రైతుకు రూ.6వేలను కేంద్రప్రభుత్వం 3వాయిదాలుగా అందిస్తుందని ఇందుకు గాను రైతులందరు ఈకెవైసి చేయించుకోవాలని తెలిపారు. కావున ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని లేనియడల తదుపరి విడత నుండి ఈకెవైసి చేయించుకోని వారు అనర్హులన్నారు. ఆగస్టు 6వ తేదీ వరకు ఈకెవైసి చేయించుకోవడానికి గడువు ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నూతన పెన్షన్‌లు పంపిణీ

**సుంకేశ్వరి(మంత్రాలయం), ఆగస్టు 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సు ంకేశ్వరి గ్రామంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పెన్షన్ నగదును గ్రామ సర్పంచ్ ముక్కరన్న ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు.మంజూరైన పెన్షన్ నగదును లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు.గ్రామానికి సుమారు 13 మంది లబ్దిదారులకు ప్రభుత్వం నూతన పెన్షన్‌లు మంజూరు చేసింది.అదేవిధంగా మాధవరం గ్రామంలో మంజూరైన పెన్షన్ నగదును మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.మాధవరం గ్రామంలో సుమారు 29 నూతన పెన్షన్‌లు మంజూరైనట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ ఆనంద్,వెల్ఫేర్ అసిస్టెంట్‌లు షహనాజ్,లక్ష్మి,పంచాయతీ కార్యదర్శి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్సీడ్రస్ షాపులో దొంగతనం

**నంద్యాల క్రైం, ఆగస్టు 3, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా కేంద్రంలో దొంగలు ఇళ్ళలోపడి దొరికినకాడికి దోచుకుని వెళ్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో రెక్కి నిర్వహించి దోపిడికి పాల్పడుతన్నారు. తాజాగా వైయస్ఆర్ జంక్షన్ సమీపంలోని ఫ్యాన్సీడ్రస్ షాపులో గుర్తుతెలియని దొంగలు జోరపడి రూ.3 లక్షలు విలువచేసే దుస్తులను దోచుకొని రూ. 40 వేల నగదు దోచుకెళ్లిన సంఘటన మంగళవారం అర్థరాత్రి చోటుచేసుకుంది. పై అంతస్తులో ఉన్నషాపు పైన పిటపిని తొలగించి షాపులో జోరపడి అందినకాడికి దోచుకెళ్లారు. ఉదయం ఆ షాపు యజమాని జబువుల్లా వచ్చి చూడగా షాపుకు వేసిన తాళాలు వేసినట్లే ఉన్నాయి కానీ పైన పిటపిని తొలగించి దోపికి పాల్పడ్డారని నంద్యాల త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉచిత బియ్యాన్ని సక్రమంగా అందించాలి

**మద్దికెర, ఆగస్టు 3, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న బియ్యాన్ని తెల్లరేషన్‌కార్డు కలిగిన లబ్దిదారులకు సక్రమంగా అందచేయాలని తహశీల్దార్ నాగభూషణం, డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు,ఆర్ఐ రవికుమార్‌లు అన్నారు. బుధవారం మద్దికెర,ఎం అగ్రహారం గ్రామాల్లో రేషన్ దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో కేంద్రప్రభుత్వం ఉచితంగా తెల్లకార్డు కలిగి ఉన్న వారికి ఒక్కొక్కరికి ఐదుకేజీలు చొప్పున బియ్యం ఇస్తూ వస్తుందని అందువల్ల డీలర్లు కార్డుదారులందరికి బియ్యాన్ని వేయాలన్నారు. అలాకాకుండ అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో బియ్యం తడవకుండ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ రంగస్వామి,డీలర్లు పాల్గొన్నారు.

## మొహరం వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

**హోలహర్వి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** రాబోవు మొహరం పండుగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మొహరం పండుగ సందర్భంగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎలాంటి గొడవలు, అల్లర్లకు తావివ్వకుండ ప్రశాంతమైన వాతావరణంలో పండుగను జరుపుకోవాలని తెలిపారు. పండుగ సందర్భంగా ఎవరైనా అల్లర్లకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోబడునని తెలియజేశారు.

## చెలమకూరి సుబ్బారెడ్డి పరామర్శించిన బిసి

**కోవెలకుంట్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మాజీ యంపిపి చెలమకూరి సుబ్బారెడ్డిని బనగానపల్లె మాజీ యంయల్ఎ, నెల్లూరు, ఒంగోలు పార్లమెంటుల తెలుగు దేశం పార్టి ఇంచార్జి. బిసి జనార్ధనరెడ్డి పరామర్శించారు.ఇటీవల సుబ్బారెడ్డి కంటికి అపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుదవారము మద్యహ్నము బిసి అయన ఇంటికి వెళ్లి పరామరి ్శంచారు.ఈయన వెంట బండల దస్తగిరి, మహేశ్వరరెడ్డి ఉన్నారు.

## ఆర్టీసీ కార్మికుల ఆందోళన

**పత్తికొండ, ఆగస్టు3, ప్రభాతవార్త:** పత్తికొండ డిపో ఎదుట ఎంప్లాయ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు ఆందోళన చేపట్టారు.కర్నూలు జిల్లా రీజనల్ కమిటీ పిలుపు మేరకు ఆర్టీసీ ఎంప్లాయ్ యూనియన్ నాయకులు ఈ.వి.ఎం.రాజు మాట్లాడుతూ కార్మికుల అనేక సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.అక్రమంగా సస్పెండ్ చేసిన ఆర్.బి.సుధాకర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన కోరారు.1/2019 సర్క్యులర్ ప్రకారం నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.ప్రభుత్వం,ప్రభుత్వాధికారులు ఇలాంటి నిర్ణయాలు కార్మికుల పై కేసులు ఎత్తివేయాలని,వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఖాసీం,కె.వి.రమణ,ఆంజనేయులు,ప్రసాద్,జయన్న,ఈరన్న,ఎం.ఎం.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్‌గర్ స్థిరంగా పోగ్రాం

**కోవెలకుంట్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త :** అగస్టు 15న ప్రతి ఇంటిపైజెండాను ప్రదర్శించాల ని(హర్,గర్,స్థిరంగా) సర్పంచు మెట్ల సరళ, ఉపసర్పంచు జిసిఆర్ సూర్యానారాయణరెడ్డి ఈఓ బాలాంజనేయులు చెప్పారు.కేంద్ర ప్రభుత్వం అదేశాల మేరకు బుదవారము స్థానిక మెజరు పంచాయితీలో జాతీయ జెండాను సర్పంచు మెట్ల సరళ అద్వర్యంలో ప్రదర్శించారు. అనంతనరము హర్‌గర్ స్థిరంగా అనే శ్లోకాలను సిబ్బంది ఉచ్చరించారు. అనంతరము సర్పంచు మాట్లాడుతూ ఈఅగస్టు 15న ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపు నిచ్చారు.

## ఎస్టీయు అధ్వర్యంలో సభ్యత్వ నమోదు - సమస్యల సేకరణ

**కర్నూలు విద్య, ఆగస్టు 3, ప్రభాతవార్తః** ఎస్టీయు సి బెలగల్ మండలశాఖ అధ్వర్యంలో పోలకల్, ఎనకండ్ల, గుండ్రేవుల,సంగాల, బెలగల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో సభ్యత్వ నమోదుకార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయుల నుంచి సమస్యలు సేకరించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యస్ గోకారి, టికె జనార్థన్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ తక్షణమే జిఓ నం.117, 128 ఉపసంహరించుకోవాలని, 3,4,5 తరగతుల విలీనాన్ని రద్దుచేయాలని,ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయనేతలపై చిన్న చిన్న కారణాలు, నిమిషం పాఠశాలకు అలస్యమైనా లెసన్ ప్లాన్లు రాయలేదని, రాసినా సక్రమంగా రాయలేదని మరుగుదొడ్లు, మధ్యాహ్నభోజనపథకం ఫోటోలు సక్రమంగా అప్లోడ్ చేయలేదని విద్యార్థుల అన్‌లైన్ హాజరు సరిగా అప్లోడ్ చేయలేదని షోకాజ్ నోటీసులు జారీచేయడం, సస్పెండ్ చేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని సూచించారు. పాదయాత్రలో ఇచ్చిన హామి మేరకు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్దరించాలని, డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రతి ఉన్నత పాఠశాలకు హెచ్ఎం, పిడి పోస్టులను కొనసాగించాలని, ప్రాథమిక విద్యను మాతృబాషలోనే కొనసాగించాలని, ఉన్నత పాఠశాలల్లో రెండు మీడియంలు కొనసాగించాలని, హెల్త్‌కార్డులు పూర్తిస్థాయిలో అమలుచేయాలని, ఉర్దు ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు మంజూరైన 660 ఎస్ఏ పోస్టులను భర్తీచేయాలని, యాప్‌ల భారాన్ని తగ్గించాలని, నాడు నేడు ఉపాధ్యాయులకు అర్జీత సెలవులు మంజూరు చేయాలని అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరారు. కెజిబి ఉపాధ్యాయులకు ఎం టి ఎస్ అమలుచేయాలని, మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద జీతాలు చెల్లించాలన్నారు. దొడ్డిదారి బదిలీలు అపి, పదోన్నతులు బదిలీల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈశ్వరప్ప, గోవింద్‌నాయక్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, దేవదాస్, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష : ఎమ్మార్పీఎస్

### ఈ సమావేశాల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**బనగానపల్లెరూరల్, ఆగస్టు3, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బనగానపల్లెలో బుధవారం రిలే నిరాహార దీక్షలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ శివన్నారాయణ,మండల ఇన్‌చార్జ్ కడియాల జయరాముదుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా శివన్నారాయణ,జయరాముడు మాట్లాడుతూ తమ నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ సాధించేందుకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నట్లు వారు తెలిపారు.వంద రోజుల్లో చట్టబద్ధత కల్పిస్తామని బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.బీజేపీ చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలన నెరవేర్చాలన్నారు.రానున్న పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్నారు.28సంవత్సరాల నుండి వర్గీకరణ చేయాలని తాము ప్రధాన డిమాండ్‌తో పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.ఏ రోజుకైనా తమ డిమాండ్‌ను సాధించుకుంటామని వారు విశ్వాసం వ్యక్తంచేశారు.మాదిగ మరియు 59 ఉపకులాలకు ధర్మబద్దంగా విద్య,ఉద్యోగ,ఉపాధి,రాజకీయ అవకాశాలు,ప్రమోషన్లు, ప్రభుత్వ,ప్రైవేట్ రంగాలలో కల్పించాలని వారు డిమాండ్ చేశారు.వృద్ధులు,వితంతు పింఛన్ల మొత్తం పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నముని,కొలిమిగుండ్ల పెద్ద ఖాసీం,నాగాంజనేయులు,దస్తగిరి,రామచంద్రుడు,రామకృష్ణ,లింగాల రాంమోహన్,గుర్రం రామచంద్రుడు,పక్కీరయ్య,కృష్ణమోహన్,సంజీవ రామయ్య,సత్యాలు,పవన్ కుమార్,నాగార్జున,రమేష్,రమణయ్య,పెద్దన్న,శివయ్య,రంగా,విజయ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు,మందులు విక్రయా షాపులను సీజ్ చేయాలి-సీపీఐ

**బనగానపల్లెరూరల్, ఆగస్టు3, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో నకిలీ విత్తనాలు,ఎరువులు మరియు పురుగు మందుల విక్రయాలు పెరిగిపోతున్నాయని సీనియర్ సీపీఐ నేతలు సుబ్బారెడ్డి,సంజీవులు,బాలకృష్ణ,శివయ్యలు ఆందోళన వ్యక్తం చేశారు.బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద నేతలు మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించే రైతులు నకిలీలతో నలిగిపోతున్నారని అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు.బనగానపల్లె షాపుల పై తరుచు దాడులు నిర్వహించి నకిలీ విత్తనాలు,మందులు,ఎరువులను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే రైతుల పక్షాన తాము ఆందోళన చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో గిరిజన సమాఖ్య అధ్యక్షులు కాలింగిరి రాముడు,రైతు సంఘం నాయకుడు ఇమాం,చేతివృత్తుల సంఘం నాయకుడు శివనాగయ్య,సీపీఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఈశ్వర్‌రెడ్డి వర్థంతి జయప్రదం చేయండి

**తుగ్గలి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** పత్తికొండ మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ ఈశ్వర్‌రెడ్డి 43వ వర ్థంతి వేడుకలను జి ఎర్రగుడి గ్రామంలో ఆయన స్థూపం వద్ద నిర్వహించడం జరుగుతుందని దీంతో ఈశ్వర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను సిపిఎం నాయకులు, కార్యకర్తలతో పాటు ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు కోరారు. ఈ వర్థంతి వేడుకలకు ముఖ్యఅతిథులుగా సిపిఎం రాష్ట్ర నాయకులు వి రాంభూపాల్,జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజినేయులుతో పాటు సిపిఎం సీనియర్ నాయకులు రంగారెడ్డి,కామ్రేడ్ ఈశ్వర్‌రెడ్డి కుమారులు రంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి,జగదీశ్‌రెడ్డి,వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరుగుతుందని సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండారెడ్డి,శ్రీరాములు,రంగస్వామి, రంగరాజు,శ్రీనివాసులు,ప్రతాప్,ఈశ్వరప్ప,రంగన్నలు తెలిపారు.

## రిటైర్డ్ మిలిటరీ అధికారికి ఘన సన్మానం

**దేవనకొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నెల్లిబండ గ్రామ నివాసి షేక్షావలి అనే మిలిటరీ అధికారిని బుధవారం ఘనంగా సన్మానించారు. 2000లో బోర్డర్ సెక్యురిటీ ఫోర్స్‌లో మిలటరీ అధికారిగా చేరి ఢిల్లీలో పనిచేస్తూ రిటైర్మెంట్ అయిన సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసులు,వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,సర్పంచ్ లలితమ్మ,మాజీ సర్పంచ్ భర్త వెంకటేష్,మల్లికార్జున గౌడ్,గ్రామస్తులు,స్నేహితులు శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సేవలో పనిచేసి పదవీ విరమణ పొంది స్వగ్రామానికి తిరిగి వచ్చి మరికొంతమంది యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్న,శేఖర్, రాజశేఖర్‌గౌడ్,పజల్బాష,బారి,రఫీ,శేషు,గోపాల తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పాఠశాలల విలీనాన్ని ఆపాలి

**ప్యాపిలి ఆగస్టు3(ప్రభాతవార్త):** మండలంలో ఐదు ఎమ్పీపి పాఠశాలలను విలీనం చేయడానికి ఆపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు విజయ్‌కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధుశేఖర్‌లు డిమాండ్ చేశారు. మండలంలోని ఏనుగమర్రి, హుసేనాపురం గ్రామాలలో పాఠశాల విలీనాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ బుధవారం పాఠశాల వద్ద ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానం పేరుతో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. విలీనం పేరుతో ప్రైమరీ స్కూళ్లను మూసి వేయడం సిగ్గుచేటన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు తగ్గించడానికి విలీనం నిర్ణయం తీసుకున్నారని, దీని వల్ల విద్యార్థులకు విద్యాబోధన తక్కువ అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 35వేల టిచర్ల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మండలంలోని హుసేనాపురం, ఏనుగమర్రి గ్రామాలలో పాఠశాలలను విలీనం చేయడం వల్ల విద్యార్థులు జాతీయ రహదారిని దాటాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, హైవేను దాటి వెళ్ళాలంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికైన అధికారులు స్పందించి పాఠశాల విలీనాన్ని నిలుపుదల చయకపోతే ఎంఈవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.డోన్ మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు జి.అశోక్, ఉపాధ్యక్షులు ఉదయ్, సహయ కార్యదర్శి సుదర్శన్‌గౌడు, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**జూపాడుబంగ్లా, ఆగస్టు 3 ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం మండ్లెం -నందికొట్కూరు గ్రామాల మధ్య వున్న రబ్బాన్ని గోడౌన్ సమీపంలో బుధవారం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పోలీసులకు పట్టుబడింది. ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నందికొట్కూరు గ్రామానికి చెందిన ముజీబ్, వడ్డెసురేష్‌లు ఉదయం 9 గంటల సమయంలో రబ్బాన్ని గోడౌన్ సమీపంలో అక్రమంగా రేషన్ బియ్యం బొలోరో వాహనాన్ని తరలిస్తున్నారు. ఈ సమాచారం పోలీసులకు అందడంతో ఎస్ఐ తన సిబ్బందితో వెళ్ళి బొలోరో వాహనాన్ని తనిఖీ చేశారు. బొలోరో వాహనంలో అనుమానస్పదంగా బియ్యం కనిపించడంతో డ్రైవర్ వడ్డె సురేష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు అంగీకరించారు. బొలోరో వాహనంలో వున్న మరో వ్యక్తి పోలీసుల కళ్ళు కప్పి పరారైయాడు. జూపాడుబంగ్లా మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో తక్కువ రేటుకు రేషన్ బియ్యాన్ని కొని పౌల్ట్రీఫాంలలో ఎక్కువ రేటుకు అమ్మడానికి తీసుకువెళ్లుతున్నట్లు నిందింతుడు అంగీకరించారు. కాగా అక్రమంగా తరలిస్తున్న 60 ప్యాకెట్లు రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని నిదింతులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.డ్రైవర్ వడ్డె సురేష్‌ను అరెస్టు చేశామన్నారు.

## కుమార స్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు03, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం షష్టిని పురస్కరించుకొని దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడింది.ఈ పూజ కార్యక్రమంలో ఏపి అటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, ఈఓ లవన్న లు పాల్గొన్నారు.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలనలోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్య అష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## రహదారుల్లో నాట్లు వేస్తున్న సిపిఐ నాయకులు

**నంద్యాల హాస్పటల్, ఆగస్టు 3, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా పట్టణ శివారులోని నందమూరినగర్, వైయస్‌నగర్ రహదారుల్లో ఉన్న పెట్రోల్ బంకువద్ద వర్షపునీరు నిల్వ ఉండి బురదమయం అవడంతో ఆ నీటిలో వరినాట్లువేస్తు చేపలుపట్టి నిరసన వ్యక్తం చేశారు. బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో రోడ్ల అధ్వాన పరిస్థితిపై రాస్తారోకో నిర్వహించారు. పట్టణ కార్యదర్శి ప్రసాద్ వుశేన్, జాకీర్, అబిబ్‌ల అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈప్రాంతంలో ఎస్ఆర్‌బిసి వారిని, ఆర్‌అండ్‌బి వారిని అడిగితే ఈరోడ్డు మాకు సబంధం లేదని పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని స్థానిక ఎమ్మెల్యే చొరవతీసుకొని ఆ రహదారిని పూర్తిచేయాలని కోరారు. ఈరహదారి వైపు రాయమాల్పురం, పులిమద్ది, మునగాల, పోలూరు, గోరుకల్లు, గడివేముల సుమారు 20 గ్రామాలు రోడ్డు వెంట రాకపోకలు సాగిస్తున్నారనా న్నరు. రహదారిని పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈరోడ్డు వెంబడి వాహనదారులు అనేకసార్లు కిందపడుతూ కాళ్లుచేతులు విరగొట్టుకున్న సంఘటనలున్నాయన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు జాకీర్‌ఖాన్, జాఫర్, మద్దిలేటి, మాబు, మల్లయ్య, కరిముల్లా,బాష, మహేంద్ర, నాయక్, ఇలియాస్, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

## 5న ముత్తైదువులచే సామూహిక కుంకుమార్చన

**బనగానపల్లెరూరల్, ఆగస్టు3, ప్రభాతవార్త:** మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయం వద్ద ఈనెల 5వ తేది శ్రావణమాస రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకుని ముత్తైదువులచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహింపనున్నట్లు ఆలయ ఈవో వి.ఎల్.ఎన్.రామానుజన్ బుధవారం తెలిపారు.5వ తేది శుక్రవారం ఉదయం 10గంటలకు శ్రీ చౌడేశ్వరిమాత,శ్రీ మహలక్ష్మిదేవి ఉత్సవమూర్తులకు అభిషేకాలు అర్చకుల ద్వారా నిర్వహింపబడతాయని ఆయన తెలిపారు.అనంతరం ఆలయ ముఖమండపం వద్ద ముత్తైదువులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం జరపబడుతుందని ఔత్సాహిక మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఈవో తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఏటా సాంప్రదాయబద్దంగా నిర్వహిస్తున్నట్లు ఈవో రామానుజన్ తెలిపారు.

CHANGE IN NAME

By this deed I, the undersigned VANGALA VASUNDHARA W/o. LATE VANGALA VENKATA SUBBA REDDY, previously my son's name called VANALA NARENDHAR REDDY (Old Name), is Changed to VANGALA NARENDHAR REDDY (New name).
Occupation: House Wife, presently residing at H.No.87-487, Sri Nagar Colony, Near Shakuntala Kalyana Mantapam, Kallur Mandal, Kurnool District, Andhra Pradesh.

## దశమి ఉత్సవాలకు మంత్రి జయరాంకి ఆహ్వానం



మంత్రి జయరాంతో గ్రామపెద్దలు

**ఆస్పరి,ఆగస్టు 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగర డోన గ్రామంలో వెలుగొందుతున్న శ్రీ చింతలాముని నల్లారెడ్డి స్వాముల దశమి ఈ నెల 7,8వ తేదీల్లో జరుగు ఉత్సవాలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంను ఆహ్వానించినట్లు రిటైర్డ్ విఆర్ఓ సీతారామిరెడ్డి,మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, గ్రామపెద్దలు వెంకన్న,పులికొండ రంగన్నలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ దశమి ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కొట్టుకుపోయిన ఉల్లి పంట



**మిడుతూరు,ఆగష్టు 3,ప్రభాతవార్త:** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గత రాత్రి కురిసన భారీ వర్షానికి ప్రభాకరరెడ్డి తన పొలంలో వేసిన ఉల్లి పంట నీటి ఉధృతికి కొట్టుకుపోయింది. రైతు తన 5ఎకరాలలో ఉల్లి పంట వేయగా భారీ వర్షానికి పంట కొట్టుకుపోయి పొలం అంత చదునుగా మారిపోయింది. దీంతో రైతుకు దాదాపు లక్ష రూపాయలు దాక నష్టపోయినట్లుగా తెలుస్తోంది. అదే విధంగా పలు ప్రాంతాలలోని పొలంలో వేసిన మొక్కజొన్న పంట కూడ నీటి ఉధృతికి తట్టుకోలేక నేలను తాకింది. ప్రస్తుత పరిసిథతుల్లో ఆ పంట కోలుకునే అవికాశాలు తక్కువని రైతులు వాపోతున్నారు. పోలాల్లో అక్కడక్కడ వర్షపు నీరు నిల్వచేరే ప్రాంతాల్లో పంట రంగుమారి బలహీన పడే అవకాశముందని రైతులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే పంటల పరిస్థితిని అంచనా వేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## నూనెపల్లె ఓవర్‌బ్రిడ్జి కింద రోడ్లు గుంతలమయం



**నంద్యాల క్రైం, ఆగష్టు 3, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణంలోని ప్రధాన రోడ్లు గుంతలమయంగా మారాయి. ఇటీవల భారీవర్షాల కారణంగా రోడ్లపై ఉన్న గుంతలనిండ నీరునిండి ప్రయాణం చేసే ప్రయాణికులకు పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కూతవేటు దూరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఆర్ఎఆర్ఎస్ తదితర ప్రభుత్వ కారా ్యలయాలు అక్కడ ఉన్నాయి. జిల్లా కలెక్టర్ కార్యా లయానికి రావాలంటే ఫ్లైఓవర్ బ్రిడ్జిమీద నుంచి ప్రయాణిం చాల్సి ఉంటుంది. ఫ్లైఓవర్ పక్కన పెద్ద కాల్వలతో మురుగు నీరు నిండిపోయి దుర్వాస వస్తుంది. ఎప్పుడు ఏ ప్రయా ణికుడు గుంతల్లో పడుతున్నారో తెలియని అయోమయం నెలకొంది. గుంతలు దుర్వాసనలు వస్తున్నప్పటికి మున్సిపల్ సిబ్బందికి కనబడడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. పారిశుద్ధ్యం అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించడంలో అధికారులు విఫలమయినట్లు తెలుస్తోంది. బ్లీచింగ్ పౌడర్ బదులు సున్నం చల్లుతున్నట్లు అరోపణలున్నాయి. ఇప్పటికైనా ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్కనున్న గుంతల మరమ్మత్తులు చేపట్టాలని ప్రయణికులకు ప్రమాదాలు జరిగే బాధ్యతను అధికారులు గుర్తించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## రాజకీయంగా ప్రత్యర్థులు - శుభ కార్యాల్లో అందరు ఒక్కటే?



**కోవెలకుంట్ల, అగస్టు 3,ప్రభాతవార్త :** ఉదయం లే చినప్పటి నుండి మన నాయకులు నాయకులు ఒక పార్టి గురించి మరోక పార్టి నాయకులు దుమ్మెత్తి పోస్తుంటారు కాని అనపుకోకుండా ఏదైన శుభకార్యాలయాల్లో కలిస్తే ఎంతో అప్యాయంగా ఒకరినొకరు పలుకరించుకుంటారు. అలాంటి సంఘటన బుదవారము ఓ వివాహ శుభ కార్యక్రమంలో బిజేపి, వైసిపి తెలుగు దేశం నాయకులు కులుసుక్ను తీరు చూపరులను అకర్శించింది. బుదవారము ఎవిఫంక్షన్ హాలులో ఒక శుభ కార్యక్రమము జరుగుతుండగా అక్కడకు నెల్లూరు.ఒంగోలు పార్లమెంటుల సమన్వ కర్త అయిన బిసి జనార్దనరెడ్డి అలాగే అళ్లగడ్డబిజేపి ఇంచార్జి భూమాకిశోరురెడ్డి, అలాగే వైసిపి నాయకులు యస్‌వి మోహన్‌రెడ్డిలు ఒకే చోట కూర్చొని సరదాగా ముచ్చటించుకోవడము అక్కడి చూపరులను అకర్శించింది.

## గుండెపోటుతో బాలిక మృతి



**ఎమ్మిగనూరు క్రైం, ఆగష్టు 03 ప్రభాతవార్త:** బెళగల్ మండలం కంపాడు గ్రామానికి చెందిన గిడ్డయ్య కూతురు అనిత గుండెపోటుతో మరణించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలోకి వెళితే కంపాడు గ్రామాం నుండి ఉరుకుంద ఈరన్నస్వామి దేవాలయనికి వెళ్లుతున్న వారు ఎమ్మిగనూరు పట్టణ సమీపంలో బాలిక చాతిలో నోప్పి ఉందని తల్లిదండ్రులకు తెలపడంతో పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహిస్తున్న సమయంలో అనిత మృతి చెందిందిన డాక్టర్లు తెలపారు, అయితే బాలికకు గతంలోనే గుండెకు రంధ్రం పడి అనారోగ్యంతో బాధపడుతూ ఉండేదని తల్లిదండ్రులు తెలిపారు, విషయం తెలుసుకున్న పోలీసులు కేసునమోదు చేసుకోన్నారు, కూతురు మరణం విని గ్రామంలోని ప్రజలు కుంటుబ సభ్యులు శోకసంద్రములో మునిగారు.

# జగన్‌ది జనరంజన పాలన

**నంద్యాల క్రైం, ఆగష్టు 3, ప్రభాతవార్త:** జనం మెచ్చిన జననేత, రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రా ష్ట్రంలో జనరంజన పాలన సాగిస్తున్నారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. బుధవారం 39వ వార్డులో ఆవార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవి, పండు, వైసీపీ కార్యకర్తలతో కలిసి గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎమె ్మల్యేకు అవార్డు ప్రజలు అపూర్వస్వాగతం పలికారు. జై శిల్పా, జై జగన్ అంటూ నినాదాలు చేశారు. గడప గడపకు వెళ్లి జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. నవరత్నాల్లో పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వార్డులో 99 శాతం నవరతా ్నల పథకాల్లో ఉన్నా వాటిని సబ్‌సెట్‌గా అందుతున్నాయని అక్కడి ప్రజలు ఆయనతో తెలిపారు. రాష్ట్ర ప్రజలు సంతోషంగా జీవనం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. అవినీతి రహిత నియంత్రణలో ప్రభుత్వం కంకణం కట్టుకుందని చెప్పుకోచ్చారు. కొందరు తెలుగుదేశం నాయకులు పనిగట్టుకొని ప్రభుత్వాన్ని విమర్శలు చేస్తున్నారని తగదన్నారు. నంద్యాల్లోని 42 వార్డుల్లో అనేక సంక్షేమ కార్య క్రమాలతో పాటు అభివృద్ధి చేశామన్నార. ఎనో ్న సంవత ్సరాలుగా కలలు కన్న నంద్యాలను జిల్లాగా చేసిన ఘనత రాష్ట్రము ఖ్యమంత్రికే దక్కిందన్నారు. అందులో భాగంగా వైద్య కళాశాల



వార్డు గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా

నేరవేరిందన్నారు. నిరుపేదలకు కోట్ల రూపాయలను వెచ్చించి సొంతకలను నెరవేరుస్తున ్న జగన్‌రెడ్డి మహానాయకుడని కొనియాడారు. సమాజ సంక్షేమం కోసం రథసారథిగా నిలిచారని చెప్పుకోచ్చారు. వచ్చే ఎన్నికల్లో ప్రతికార్యకర్త పార్టీ గెలుపుకోసం పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ స్థలంలో అనాధికారిక వ్యాపారాలు

### - టెండర్లు గడువు ముగిసినా యథేచ్ఛగా వ్యాపారం
### - ఆర్టీసీ ఆదాయానికి గండి...
### - నిబంధనలు గాల్లోకి....
### పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

**ఆదోనిలీగల్, ఆగస్ట్03, ప్రభాతవార్త ;** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సంస్థ నిబంధనల మేరకు ఆయా ఆర్టీసీ బస్టాండ్‌లకు సంబంధించిన స్థలాల్లో (ఖాళీ స్థలాలు) వ్యాపారస్థులకు టెండర్ల ద్వారా కేటాయించి దాని ద్వారా వచ్చిన అద్దెలు(బాడుగలు) ఆర్టీసీ సంస్థలకు ప్రభుత్వ ఖజానాలో జమ చేయడం జరుగుతుంది. కానీ ఈ ఖాళీ స్థలాల ద్వారా భారీ ఆదాయం ఆర్టీసీకి చేకూరుతుంది.



టెండర్లు అయిపోయినా యథేచ్ఛగా కొనసాగుతున్న దుకాణం

ఈ నేపథ్యంలో ఆదోని ఆర్టీసీ బస్టాండ్ పరిధిలోని రోడ్డు పక్కల డిపో ముందు కొన్ని దుకాణాలు గతంలో టెండర్లు దక్కించుకుని వ్యాపారం చేశాయి. కానీ టెండర్లు గడువు తీరిపోవడం జరిగింది. ఈ యేడాది ఫిబ్రవరి నెలాకరి వరకు గడువు తీరిపోయినట్లు సమాచారం. మేలో ఆర్టీసీ కర్నూలు వారు టెండర్లు కొత్తగా వేశారు. కొత్తగా టెండర్లు పాడిన వారికి షాపులు అప్పజెప్పాల్సి ఉంది. ఇందుకు విరుద్ధంగా ఆర్టీసీ నిబంధనలు తుంగలో తొక్కి ఆర్టీసీ డిపో ఎదురుగా ఓ దుకాణం యజమాని షెడ్డులో వ్యాపారం గడువు తీరిపోయినా యథేచ్ఛగా తన వ్యాపారం చేస్తూ మూడుపువ్వులు, ఆరు కాయలుగా కొనసాగి స్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. సంస్థకు మాత్రం ఒక్కపైకా కూడా చెల్లించకుండా అనాధికారికంగా వ్యాపారం సాగిస్తుంటే దీని వెనకాల మర్మం ఏంటీ...? ఎవరి హస్తం ఉందో వేచి చూడాల్సిందే. ఆర్టీసీ నిబంధనలు చాలావరకు పాటించాల్సిన అవసరం ఉంది. టెండర్లు గడువు పూర్తి అయితేనే వెంటనే ఆ దుకాణాలు ఖాళీ చేసి ఆ తాళం చెవులు సంబంధిత ఆర్టీసీ అధికారులకు అప్పజెప్పాల్సి ఉంది. కానీ ఆదోనిలో ఈ తతంగం కొనసాగుతుందో లేదో వారివారి విజ్ఞప్తి వదిలేస్తున్నాం అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నూతన పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల

**బనగానపల్లెరూరల్,ఆగస్టు3,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని అర్హులైన వారికి నూతనంగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేశారు.బుధవారం పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిడివో ఏ.శివరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు కార్యాలయం చేరుకోగానే ప్రభుత్వ అధికారులు ఘనస్వాగతం పలికారు.అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గురించి,వారు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి పలువురు వైసీపీ నాయకులతోపాటు అధికారులు వివరించారు.అలాగే నూతనంగా అందుకున్న పింఛన్‌దారులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి,ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మంచిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం ఎంతో అవసరమని వైసీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే ప్రజలను ఆకాక్షించారు.గత ప్రభుత్వంలో పింఛన్లు రావాలంటే జన్మభూమి కమిటీ సంతకాలు ఎంతో అవసరమని అయితే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో పార్టీ,మతం,కులం,ప్రాంతం చూడకుండా అర్హత ఉంటే చాలు పింఛన్ అందడం జరుగుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి,వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ అధ్యక్షులు కుమ్మరి సురేష్,ఎంపిపి మానసవీణ,సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,బండి బ్రహ్మానందరెడ్డి,టంగుటూరు హనుమంతరెడ్డి,లింగాల పెద్ద శివారెడ్డి,యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,తిమ్మాపురం సర్పంచ్ అల్లె సుప్రజారెడ్డి,అల్లె సురేష్‌రెడ్డి,పసుపల జనార్ధన్‌రెడ్డి,పసుపల సర్పంచ్ మోహన్‌బాబు,అబ్దుల్ ఫైజ్,సైకిల్ షాప్ మహబూబ్ బాషా,నందివర్గం చంద్రశేఖర్‌రెడ్డి,నారాయణ,బీరవోలు సర్పంచ్ సురేష్,జిల్లెల్ల శివరామిరెడ్డి,శివశంకర్‌రెడ్డి,కాపులపల్లె వెంకటేశ్వర్లు,కోడూరు రామచంద్రారెడ్డి,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి,వెంకటాపురం తూర్పింటి శ్రీనివాసరెడ్డి,గోవిందిన్నె వెంకటయ్య, కిశోర్,నీలి శ్రీనివాసులు,కైప ప్రతాప్‌రెడ్డి,అప్పలాపురం అశోక్ కుమార్‌రెడ్డి,పాతపాడు సత్యంరెడ్డి,చిన్నస్వామి,చిన్నరాజుపాలెం సాంగె శంకర్‌నాయక్,దేవుడు,సుబ్బరాయుడు,సీఐ సుబ్బరాయుడు,ఎస్ఐ పి.రామిరెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ప్రేమికులకు 'ఇక పండగ'

### -మొదటిసారిగా అసోషియేషన్ ఏర్పాటు -మున్సిపల్ చైర్మన్ చొరవతో ఆవిర్భావం
### -'డోన్ క్రికెట్ అసోషియేషన్'గా రిజిస్ట్రేషన్



డోన్ క్రికెట్ అసోషియేషన్ ఆవిర్భావం సందర్భంగా జరిగిన కీలక సమావేశం



ప్రెసిడెంట్ సీనియర్ న్యాయవాది ముడియాల నాగభూషణంరెడ్డి



ప్రధాన కార్యదర్శి సప్తశైల రాజేష్

**డోన్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** చిన్న పిల్లల దగ్గరనుంచి పెద్దవయస్సుగల వారికి కూడా అత్యంత క్రేజీవున్న ఆట ఏదైనా వుందా అంటే ఎవరైనా ఒక్కటే సమాదానం చెప్పేది అది క్రికెట్ అని. క్రికెట్ ఆట వస్తుందంటే చాలు టివిలకు అతుక్కుపోయి కూర్చోవడం అందరికీ అలవాటై పోయింది. పట్టణంనుంచి పల్లెదాకా కొద్దిపాటి స్థలం కన్పించిందంటే చాలు అక్కడ మూడు విక్కెట్లు వెలుస్తాయి. ఆ స్థలం ఆటాడే పిల్లలకు అదే అతిపెద్ద క్రికెట్ గ్రౌండ్ అయిపోతుంది. ఇక సెలవు రోజులు వచ్చాయంటే చాలు పిల్లలకు చిన్నపాటి స్థలంకూడా క్రికెట్ ఆడేందుకు పట్టణంనుంచి సుమారు 3కి.మీ. దూరంవరకు కొరతగానే వుంటుందన్నది అందరికీ తెలిసిన విషయమే. అంత క్రేజీగల క్రికెట్ ఆడేందుకు కాని, ఆటడించేందుకు కాని దశ, దిశ లేకపోవడంతో ఎవరి పద్దతిలో వారు టోర్నమెంట్లు నిర్వహిస్తూ ఆనందాన్ని పొందుతున్నారు. అంతేగాకుండా క్రికెట్‌పట్ల ఇంత మక్కువ ఉన్నప్పటికి బావితరాలకు సరైన క్రికెట్ ప్లేస్ లేని కారణంగా కొంతమేరకు ఇష్టం ఉన్నప్పటికి ఆట ఆడలేని పరిస్థితుల్లో మరికొంతమంది యువ క్రీడాకారులు ఆడలేకపోతున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని క్రికెట్ ఆడేందుకు ఒక మార్గాన్ని, ఆటాడే యువతకు ఒక దిక్సూచీని, తగు సలహాలను ఇవ్వడంతోపాటు క్రికెట్ అభివృద్దికోసం పాటుపడేందుకు ఒక ప్లాట్ ఫాం వుండాలన్న ఉద్దేశ్యంతో డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేస్ మదిలో మెదిలిన ఆలోచనకు ఒక రూపం ఇచ్చారు. క్రీడలపట్ల, క్రికెట్‌పట్ల మక్కువచూపే పట్టణంలోని ఉత్సాహవంతులైన యువతనంతా ఒకచోట సమావేశపర్చి తన ఆలోచనను వారిముందుంచి ఇందుకోసం ఒక అసోషియేషన్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించారు.

**'డోన్ క్రికెట్ అసోషియేషన్' (డిసిఏ)గా నామకరణం:** మున్సిపల్ చైర్మన్ చాంబర్‌లో బుధవారం జరిగిన సమావేశంలో క్రీడాభిమానులందరి సమక్షంలో 'డోన్ క్రికెట్ అసోషియేషన్'గా నామకరణం చేస్తూ దీన్ని రిజిస్ట్రేషన్ చేయిస్తున్నట్లు రాజేష్ ప్రకటించారు. ఇందుకోసం 19మందితో కూడిన నూతన కార్యవరాన్ని సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇకపై క్రికెట్‌పరంగా ఈ ప్లాట్‌ఫాం పలు కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, క్రికెట్ అభివృద్దికి, భవిష్యత్ తరాల వారికి ఒక మార్గదర్శకంగా అసోషియేషన్ పనిచేస్తుందని రాజేష్ చెప్పారు.

**ప్రెసిడెంట్‌గా నాగభూషణంరెడ్డి, సెక్రటరీగా రాజేష్:** డోన్ క్రికెట్ అసోషియేషన్ (డిసిఏ) ప్రెసిడెంట్‌గా సీనియర్ న్యాయవాది ముడియాల నాగభూషణంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌లు ఎన్నికయ్యారు. వీరితోపాటు వైస్ ప్రెసిడెంట్లుగా బాషా మసాల ఏరియా కోఆర్డినేటర్ ఎస్ కమాల్‌బాషా, వ్యాపారవేత్త చాటకొండ ఓంప్రకాష్, జాయింట్ సెక్రటరీలుగా పారిశ్రామికవేత్త పి ఖాజా మొహిద్దీన్, లెక్చరర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ పి చంద్రశేఖర్, ట్రెజరర్‌గా సీనియర్ న్యాయవాది ఆలా శ్రీధర్, లీగల్ అడ్వయిజర్‌గా మరో న్యాయవాది అచ్చలాడి శ్రీనివాసభట్, ఎక్సిక్యూటివ్ కమిటీ సభ్యులుగా మున్సిపల్ కౌన్సిలర్ నాగేంద్ర, పారిశ్రామికవేత్త వై మురళిమోహన్‌రెడ్డి, కెవి రమణ, ఎస్‌టి అనార్, జ్యోతి మిత్రమండలి శ్రీనివాసులు, పిఇటి మోహన్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ సాదిక్, వాణిజ్యవేత్త జి సతీష్, కొండపేట టి సతీష్, ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారి కె ప్రశాంత్, సాయి విజయ్‌కుమార్‌లతోకూడిన కమిటీని ఎన్నుకున్నట్లు సమావేశంలో తీర్మానించారు.

## అకాలవర్షం..అపార నష్టం..!

### - 3ఎకరాలలో నీట మునిగిన పత్తి,వేరుశనగ
### - కన్నీటి పర్యాంతమైన రైతు కారుమంచి బసవరాజు



**తుగ్గలి,ఆగస్టు 3,ప్రభాతవార్త :** బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి రైతులకు తీవ్ర నష్టం చేకూరింది. మండల పరిధిలోని గిరిగెట్ల గ్రామానికి చెందిన రైతు కారుమంచి బసవరాజుకు చెందిన నాలుగెకరాల పొలం కలదు. నాలుగు ఎకరాల్లో 3ఎకరాలలో పత్తి,వేరుశనగ వేయడం జరిగిందని తెలిపారు. బుధవారం కురిసిన భారీ వర్షానికి వేసిన పంటలు పూర్తిగా మోకాళ్లలోతు నీటిలో మునిగిపోయాయని ఆయన కన్నీటి పర్యాంతమయ్యారు. వేల రూపాయలు అప్పుచేసి సాగుచేసిన పత్తి,వేరుశనగ పంటలు అకాల వర్షానికి తనకు తీవ్ర నష్టం వాటిల్లిందని బోరున విలపించాడు. దీంతో వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంటను పరిశీలించి తనకు రాష్ట్రప్రభుత్వం ద్వార పంట నష్టపరిహారం అందేలా చూడాలని ఆయన కోరారు.

## గాజులదిన్నెకు భారీ వరద

### -ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1600 క్యూసెక్కులు



గాజులదిన్నె ప్రాజెక్టు

**గోనెగ ంఢ్ల ఆగస్టు 3 ప్రభాతవార్త :** గాజులదిన్నె ప్రాజెక్టు కు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.ప్రాజెక్టు ఎగువ ప్రాంతమైన పత్తికొండ,మద్దికెర,తుగ్గలి, ఆస్పరి,బిల్లేకల్,ఆదోనిలో వర్షాలు కురిశాయి.ప్రాజెక్టు నీటి మట్టం 377 మీటర్లు కాగా ప్రస్తుతం 373.60మీటర్ల వరకు నీరు చేరిందని డీఇ విజయ్ కుమార్,ఎఇఇ ఎమ్ సి ఆలీ తెలిపారు.మంగళవారం ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు కురవడంతో వరద నీరు ప్రాజెక్టులోకి 1600 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందని తెలిపారు.అలాగే ఎల్లెల్సీ నీరు 130 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి మాలించారు. గంజహళ్ళి గ్రామా సమీపంలో ఉన్న మల్లెల వంక నుండి భారీ వరద నీరు ప్రాజెక్టులో చేరుతుంది.ఈఏడాది జూలై చివరి నుంచే వర్షాలు కురుస్తుండటంతో ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తం చేశారు.అలాగే ఎగువ ప్రాంతంలో ఈ ఏడాది ఆశించిన మేరకు వర్షాలు కురిస్తే గాజులదిన్నె ప్రాజెక్టు పూర్తి స్థాయిలో ని ండుతుందని ప్రాజెక్టు డీఇ విజయ్‌కుమార్,ఎఇఇ ఎమ్ సి ఆలీ తెలిపారు.

## చిన్నపాటి వర్షానికే బురదనీటిమయం - అధికారుల వైఫల్యమే కారణం



లక్ష్మీనరగ్, శ్రీరాంనగర్ కాలనీ

**కర్నూలు మున్సిపాలిటి, ఆగష్టు 3, ప్రభాతవార్త:** కర్నూలు కార్పొరేషన్ అధికారుల వైఫల్యకారణమని లక్ష్మీనరగ్, శ్రీరాంనగర్ కాలనీవాసులు ధ్వజమెత్తారు. ఎక్కడనుంచే వచ్చే సుద్దవాగు వంకను చిన్న డ్రైనేజీ కాల్వగా మార్చి కెసికెనాల్ యూ టిలో కలపడమంటే దున్నపోతు ఈనిందంటే గాటికి కట్టెయ్ అన్నచందంగా ఉందని వార్డు కమిటీలు ఓ ప్రకటనలో పేర్కొన్నాయి. మేయర్ ఉన్నత విద్యను అభ్యసించిన మేధావి అయినా, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏస్ అయినా, పర్యవేక్షించే ఇంజనీర్లు కూడ అలోచన చేయకుండా పనులు చేస్తే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని పేర్కొంటూ లక్ష్మీనగర్‌ను మురికి డ్రైనేజీగా మార్చటంలో కర్నూలు కార్పొరేషన్ అధికారులు అగ్రగణ్యులు. ప్రజలు ఏమైనా పర్వాలేదు, కమిషన్ల కక్కుర్తి, లేదా పనులుచేసి చేతులు దులుపుకునే నైజమని మాజీ ఎమ్మెల్యే గఫూర్ విమర్శించారు. సుద్దవాగు వరదనీరు.అనేక విధుల నుంచి వచ్చే మురికినీరు కెనాల్‌లో కలువకుండా పది పది ఎత్తు వెడెల్పులో సుద్దవాగు నుంచి యూ టి వరకు నిర్మించి పైన స్లాబ్‌వేసి పూర్తిచేయాలని సర్వేచేయించి నిధులు మంజూరు చేయిస్తే రెండుసార్ల శంఖుస్థాపన చేసి పూర్తిచేయకపోవడం వల్లనేడు మురికికంపులో ప్రజలుజీవించాల్సి వస్తోందన్నారు.టిడ్కో ఇళ్ళ ప్రారంభానికి పొదుపు మహిళల సమీకరణ, చెత్తపన్ను వసూలు అంటూ కిందిస్థాయి ఉద్యోగులను వేదించకుండా ప్రజల మౌలిక సమస్యలు తీర్చడంలో శ్రద్దవహిస్తే అధికారపార్టీకి సేవచేసినట్లెనని పేర్కొన్నారు.

## జిల్లాలో విద్యాప్రమాణాల పెంపునకు కృషి - విధుల్లో చేరిన నూతన డిఇఓ



బాధ్యతలు స్వీకరిస్తున్న డిఇఓ

**నంద్యాల విద్య, ఆగష్టు 3, ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పడిన నంద్యాల జిల్లాలో విద్యాప్రమాణాల పెంపుకు కృషిచేస్తానని పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల మనసు నొప్పించకుండా ఏవరిపనివారు చేసుకుపోతే సమస్యలు ఉత్పన్నం కావని జిల్లా విద్యాశాఖాధికారిణి పి వసుంధరాదేవి పేర్కొన్నారు. రాష్ట్ర ఉన ్నతాధికారుల అదేశాల మేరకు బుధవారం నంద్యాల డిఇఓగా బాధ్యతలు చేపట్టారు. ఈసందర ్భంగా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో 29 మండలాల్లో అన్ని పాఠశాలల పనితీరు మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటామని తెలిపారు. ఉన్నతాధికారుల అదేశాల మేరకు డిఇఓ కార్యాలయ సిబ్బంది,డిప్యూటి డిఇఓలతో కలిసి విద్యాప్రమాణాలు పెంపొందేందుకు ఓ ప్రణాళికబద్ధంగా విద్యను ముందుకు కొనసాగిస్తామన్నారు. మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని నాడు నేడు పనులతో పాటు జగనన్న గోరుముద్ద, పుస్తకాల పంపిణి, విద్యాకానుక, అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాలు ప్రజల అశీస్సులతో లబ్దిదారులకు అందజేసే ప్రణాళిక ప్రకారం నిబంధనల మేరకు అర్హులైన వారికి అందేవిధంగా సిబ్బంది కృషిచేస్తున్నారని పేర్కొనా ్నరు. జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్‌ను కలిసి విధుల్లో చేరినట్లు ఆమె పేర్కొన్నారు.

## పంటను నాశనం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



ఎస్ఐకు వినతిపత్రం అందజేస్తున్న జైభీమ్ ఎంఆర్‌పిఎస్ నాయకులు

**మంత్రాలయం,ఆగస్టు 3,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని చెట్నహళ్ళి గ్రామానికి చెందిన సుందరమ్మ,శ్యామలమ్మలకు స.నం 109లో 0.48 ఎకరముల భూమి ఉంది.ఈ భూమిని గత 35 ఏళ్ళుగా సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.అయితే గ్రామానికి చెందిన పరుశప్ప,తిక్కయ్య,గోపా ల్,మహదేవ అనువారు రాత్రి సమయంలో పంటను దున్ని నాశనం చేసినట్లు తెలిసింది.దళితుల భూమిని అక్రమంగా దున్నిన వీరిని కఠినంగా శిక్షించాలని జైభీమ్ ఎంఎఆర్‌పిఎస్ నాయకులు చిక్కం జానయ్య,రవి,సుమాలలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మంత్రాలయంలో ధర్నా నిర్వహించి ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,తహశిల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు.అదేవిధంగా గ్రామ సర్వేయర్ అక్రమంగా ఇతరులకు ఈ స,నం పై పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు.పంటను నష్ట పరచిన వారిపై ఎస్‌సి,ఎస్‌టి కేసు నమోదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అనిల్,మారెప్ప,భీమప్ప,రాజు,మోజస్,సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

:- పత్తికొండ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి

**తుగ్గలి,ఆగస్టు 3,ప్రభాతవార్త :** ఈ నెల 13న పత్తికొండ పట్టణంలో జరుగనున్న లోక్ అదాలత్‌ను కక్షదారులు సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని జొన్నగిరి పోలీస్‌స్టేషన్‌లో పెండింగ్ కేసులను స్థానిక ఎస్ఐ రామాంజనేయులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ చిన్నచిన్న తగాదాలు,రోడ్డు ప్రమాదాలు,భూ తగాదాలతో పాటు మరిన్ని పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్‌లో ఇరువురు పెద్దల సమక్షంలో కూర్చుని కోర్టులో రాజీ పడవచ్చునన్నారు. లోక్ అదాలత్ కేసులు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులన్నీ లోక్ అదాలత్ ద్వార పరిష్కరించుకోవచ్చుని ఆయన తెలిపారు.



రికార్డులను పరిశీలిస్తున్న సిఐ రామకృష్ణారెడ్డి